# 2 రాజులు 2వ అధ్యాయము

1 యెహోవా సుడిగాలిచేత ఏలీయాను ఆకాశమునకు ఆరోహణము చేయింపబోవు కాలమున ఏలీయాయు
ఎలీషాయు కూడి గిల్గాలు నుండి వెళ్లుచుండగా 2 ఏలీయా – యెహోవా నన్ను బేతేలునకు పొమ్మని సెలవిచ్చియున్నాడు
గనుక నీవు దయచేసి యిక్కడ నుండుమని ఎలీషాతో అనెను. ఎలీషా – యెహోవా జీవముతోడు, నీ జీవముతోడు,
నేను నిన్ను విడువనని చెప్పగా వారిద్దరును బేతేలునకు ప్రయాణము చేసిరి. 3 బేతేలులో ఉన్న ప్రవక్తల శిష్యులు
ఎలీషాయొద్దకు వచ్చి – నేడు యెహోవా నీయొద్దనుండి నీ గురువును పరమునకు తీసికొని పోవునని నీవెరుగుదువా
అని ఎలీషాను అడుగగా అతడు – నేనెరుగుదును, మీరు ఊరకుండుడనెను. 4 పిమ్మట ఏలీయా – ఎలీషా,
యెహోవా నన్ను యెరికోకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడ ఉండుమని ఎలీషాతో
అనగా అతడు యెహోవా జీవముతోడు నీ జీవముతోడు, నేను నిన్ను విడువననెను గనుక వారిద్దరు యెరికోకు
ప్రయాణము చేసిరి. 5 యెరికోల ఉన్న ప్రవక్తల శిష్యులు ఎలీషాయొద్దకు వచ్చి – నేడు యెహోవా నీ
యొద్దనుండి నీ గురువును పరమునకు తీసికొని పోవునని నీవెరుగుదువా అని ఎలీషాను అడుగగా అతడు –
నేనెరుగుదును మీరు ఊరకుండుడనెను. 6 అంతట ఏలీయా – యెహోవా నన్ను యొర్దానునకు పొమ్మని
సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడ ఉండుమని ఎలీషాతో అనగా అతడు – యెహోవా జీవముతోడు
నీ జీవముతోడు, నేను నిన్ను విడువనని చెప్పెను గనుక వారిద్దరును ప్రయాణమై సాగి వెళ్లిరి. 7 ప్రవక్తల శిష్యులలో
ఏబదిమంది దూరమున నిలిచి చూచుచుండగా వారిద్దరు యొర్దానునదిదగ్గర నిలిచిరి. 8 అంతట ఏలీయా తన
దుప్పటి తీసికొని మడత పెట్టి నీటిమీద కొట్టగా అది ఇవతలకును అవతలకును విపోయెను గనుక వాద్దరు
పొడినేలమీద దాటిపోయిర. 9 వారు దాటిపోయిన తరువాత ఏలీయా ఎలీషాను చూచి – నేను నీ యొద్దనుండి
తీయబడకమునుపు నీ కొరకు నేనేమి చేయకోరుదువో దాని నడుగుమని చెప్పగా ఎలీషా – నీకు కలిగిన ఆత్మలో
రెండుపాళ్లు నా మీదికి వచ్చునట్లు దయచేయుమనెను. 10 అందుకతడు – నీవు అడిగినది కష్టతరముగా నున్నది;
అయితే నీయొద్దనుండి తీయబడినప్పుడు నేను నీకు కనబడినయెడల ఆ ప్రకారము నీకు లభించును, కనబడనియెడల
అది కాకపోవునని చెప్పెను. 11 వారు ఇంక వెళ్లుచు మాటలాడుచుండగా ఇదిగో అగ్నిరథమును అగ్నిగుఱ్ఱములను
కనబడి వీరిద్దరిని వేరు చేసెను; అప్పుడు ఏలీయా సుడిగాలిచేత ఆకాశమునకు ఆరోహణమాయెను. 12 ఎలీషా
అదిచూచి – నా తండ్రీ నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే అని కేకలు వేసెను; అంతలో
ఏలీయా అతనికి మరల కనబడకపోయెను. అప్పుడు ఎలీషా తన వస్త్రమును పట్టుకొని రెండు తునకలుగా
చేసెను. 13 మరియు ఏలీయా దుప్పటి క్రిందపడగా అతడు దాని తీసికొని యొర్దాను ఒడ్డునకు వచ్చి నిలిచి 14
ఒంటి మీదినుండి క్రిందపడిన ఆ దుప్పటిని పట్టుకొని నీటిమీద కొట్టి – ఏలీయా యొక్క దేవుడైన యెహోవా
ఎక్కడ ఉన్నాడనెను. అతడు ఆ దుప్పటితో నీటిని కొట్టగా అది ఇటు అటు విడిపోయినందున ఎలీషా అవతలి
యొడ్డునకు నడిచిపోయెను. 15 యెరికో దగ్గరనుండి కనిపెట్టుచుండిన ప్రవక్తల శిష్యులు అతని చూచి – ఏలీయా
ఆత్మ ఎలీషామీద నిలిచియున్నదని చెప్పుకొని, అతనిని ఎదుర్కొనబోయి అతనికి సాష్టాంగ నమస్కారముచేసి 16

అతనితో ఇట్లనిరి – ఇదిగో నీ దాసులమైన మా యొద్ద ఏబదిమంది బలముగలవారున్నారు; మా మీద దయయుంచి
నీ గురువును వెదకుటకు వారిని పోనిమ్ము, యెహోవా ఆత్మ అతనిని ఎత్తి యొక పర్వతము మీదనైనను
లోయయందైనను వేసి యుండునేమో అని మనవి చేయగా అతడు – ఎవరిని పంపవద్దనెను. 17 అతడు
ఒప్పవలసినంత బలవంతము చేసి వారతని బతిమాలగా అతడు పంపుడని సెలవిచ్చెను గనుక వారు ఏబదిమందిని
పంపిరి. వీరు వెళ్లి మూడు దినములు అతనిని వెదకినను అతడు వారికి కనబడకపోయెను. 18 వారు యెరికో
పట్టణమందు ఆగియున్న ఎలీషాయొద్దకు తిరిగిరాగా అతడు – వెళ్లవద్దని నేను మీతో చెప్పలేదా అని వారితో
అనెను. 19 అంతట ఆ పట్టణపువారు – ఈ పట్టణమున్నచోటు రమ్యమైనదని మా యేలినవాడవైన నీకు
కనబడుచున్నదిగాని నీళ్లు మంచివికావు. అందుచేత భూమియు నిస్సారమైనయున్నదని ఎలీషాతో అనగా 20
అతడు – క్రొత్తపాత్రలో ఉప్పువేసి నా యొద్దకు తీసికొనిరండని వారితో చెప్పెను. వారు దాని తీసికొనిరాగా 21
అతడు ఆ నీటి ఊటయొద్దకుపోయి అందులో ఉప్పువేసి, – యెహోవా సెలవిచ్చునదేమనగా – ఈ నీటిని నేను
బాగుచేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగక పోవును. భూమియు నిస్సారముగా ఉండదు అనెను. 22
కాబట్టి నేటివరకు ఎలీషా చెప్పిన మాటచొప్పున ఆ నీరు మంచిదైయున్నది. 23 అక్కడనుండ అతడు బేతేలునకు
ఎక్కివెళ్లెను అతడు త్రోవను పోవుచుండగా బాలురు పట్టణములోనుండి వచ్చి – బోడివాడా ఎక్కిపొమ్ము, బోడివాడా
ఎక్కిపొమ్మని అతని అపహాస్యము చేయగా 24 అతడు వెనుకకు తిరిగి వారినిచూచి యెహోవా నామమునుబట్టి
వారిని శపించెను. అప్పుడు రెండు ఆడు ఎలుగుబంట్లు అడవిలో నుండి వచ్చి వారిలో నలువది యిద్దరు బాలురను
చీల్చివేసెను. 25 అతడు అచ్చటనుండి పోయి కర్మెలు పర్వతమునకు వచ్చి అచ్చటనుండి పోయి షోమ్రోనునకు
తిరిగివచ్చెను.

# 2 Kings 2

*Elijah divides Jordan. and is taken up into heaven.*

1 And it came to pass, when the LORD would take up Elijah into heaven by a whirlwind, that Elijah went with Elisha from Gilgal.

2 And Elijah said unto Elisha, Tarry here, I pray thee; for the LORD hath sent me to Bethel. And Elisha said unto him, As the LORD liveth, and as thy soul liveth, I will not leave thee. So they went down to Bethel.

3 And the sons of the prophets that were at Bethel came forth to Elisha, and said unto him, Knowest thou that the LORD will take away thy master from thy head to day? And he said, Yea, I know it; hold ye your peace.

4 And Elijah said unto him, Elisha, tarry here, I pray thee; for the LORD hath sent me to Jericho. And he said, As the LORD liveth, and as thy soul liveth, I will not leave thee. So they came to Jericho.

5 And the sons of the prophets that were at Jericho came to Elisha, and said unto him, Knowest thou that the LORD will take away thy master from thy head to day? And he answered, Yea, I know it; hold ye your peace.

6 And Elijah said unto him, Tarry, I pray thee, here; for the LORD hath sent me to Jordan. And he said, As the LORD liveth, and as thy soul liveth, I will not leave thee. And they two went on.

7 And fifty men of the sons of the prophets went, and stood to view afar off: and they two stood by Jordan.

8 And Elijah took his mantle, and wrapped it together, and smote the waters, and they were divided hither and thither, so that they two went over on dry ground.

9 And it came to pass, when they were gone over, that Elijah said unto Elisha, Ask what I shall do for thee, before I be taken away from thee. And Elisha said, I pray thee, let a double portion of thy spirit be upon me.

10 And he said, Thou hast asked a hard thing: nevertheless, if thou see me when I am taken from thee, it shall be so unto thee; but if not, it shall not be so.

11 And it came to pass, as they still went on, and talked, that, behold, there appeared a chariot of fire, and horses of fire, and parted them both asunder; and Elijah went up by a whirlwind into heaven.

12 And Elisha saw it, and he cried, My father, my father, the chariot of Israel, and the horsemen thereof. And he saw him no more: and he took hold of his own clothes, and rent them in two pieces.

*Elisha is manifested to be Elijah's successor.*

13 He took up also the mantle of Elijah that fell from him, and went back, and stood by the bank of Jordan;

14 And he took the mantle of Elijah that fell from him, and smote the waters, and said, Where is the LORD God of Elijah? and when he also had smitten the waters, they parted hither and thither: and Elisha went over.

15 And when the sons of the prophets which were to view at Jericho saw him, they said, The spirit of Elijah doth rest on Elisha. And they came to meet him, and bowed themselves to the ground before him.

16 And they said unto him, Behold now, there be with thy servants fifty strong men; let them go, we pray thee, and seek thy master: lest peradventure the Spirit of the LORD hath taken him up, and cast him upon some mountain, or into some valley. And he said, Ye shall not send.

17 And when they urged him till he was ashamed, he said, Send. They sent therefore fifty men; and they sought three days, but found him not.

18And when they came again to him, (for he tarried at Jericho,) he said unto them, Did I not say unto you, Go not?

*Elisha heals the waters of Jericho, Those that mocked Elisha destroyed.*

19And the men of the city said unto Elisha, Behold, I pray thee, the situation of this city is pleasant, as my lord seeth: but the water is naught, and the ground barren.

20And he said, Bring me a new cruse, and put salt therein. And they brought it to him.

21And he went forth unto the spring of the waters, and cast the salt in there, and said, Thus saith the LORD, I have healed these waters; there shall not be from thence any more death or barren land.

22So the waters were healed unto this day, according to the saying of Elisha which he spake.

23And he went up from thence unto Bethel: and as he was going up by the way, there came forth little children out of the city, and mocked him, and said unto him, Go up, thou bald head; go up, thou bald head.

24And he turned back, and looked on them, and cursed them in the name of the LORD. And there came forth two she bears out of the wood, and tare forty and two children of them.

25And he went from thence to mount Carmel, and from thence he returned to Samaria.